# 'నాకో కథ వ్రాయాలని వుంది'

— అడ్సుమల్లి లక్ష్మి & భూపతి

"ఏ మండోయ్ !"

...................."

"ఏ మండోయ్, మిమ్మల్నే"

వరండాలో వాలు కుర్చీలో కూర్చుని ఏదైనా కథ వ్రాయాలని ఆలోచిస్తున్న నాకు శ్రీమతి పిలుపు చిరాకని పించటంతో మౌనంగా కూర్చుండి పోయాను.

"అబ్బ. ఏం మనిషో బాబూ ! ఎప్పుడూ అలా ముంగిట్లో కునికి పాట్లు పడుతు కూచుంటే అంగిట్లోకి అయిదు వేళ్ళు ఎలా వెళ్తాయను కుంటారో ఏమో !" - శ్రీమతి తనలో తనే గొణుక్కోవడం నాకు విని పించక పోలేదు.

ఎంతో సేపట్నుంచి ఆలోచిస్తున్నాను. కాని కథా వస్తువేమీ దొరకటం లేదు.

ఐనా నా పిచ్చిగాని నా బోటి గాడికి కథ లేమిటి ! జగతిని వెలుగు వెల్లువలో ముంచే ఉషాసుందరి దర్శనం నుండి రాత్రికి నిద్రా దేవి కౌగిలిలో కరిగిపోయే వరకూ అన్నీ సమస్యల్తో బ్రతికే తనకు కథ లేమిటి ?

ఇనుపగజ్జెలదేవి కబంధ హస్తాల్లో కొట్టు మిట్టాడుతూ కేవలం రెండువందల రూపాయ లతో ఆరుప్రాణాల్ని ముప్పయి రోజుల పాటు పోషిస్తున్న తనబోటి యల్డీసీ గాడికి కథలేమిటి ?

ఎదుగూ బొదుగూలేని జీవితంతో పెరుగు తున్న సంసార దీపాన్ని కొండెక్కకుండా కాపాడుకుంటూ చావలేక బ్రతుకుతూ క్షణ క్షణానికి చస్తూ బ్రతుకుతూన్న తనలాటి వాడికి కథలేమిటి?

కథలు వ్రాయాలన్నా, చదవాలన్నా, కథల పుస్తకాలన్నా ఈ పనులన్నీ చెయ్యా ల్సింది, సతిసుతలకోసం పదిపైసల పువ్వుల కొనాలన్నా, కొందామన్నా, మార్కెట్ కు కూరల కోసం సిటీబస్ లో వెళ్ళాలన్నా, చంటాడు ఏడుస్తూంటే ఒక పావలా పెట్టి మట్టిబొమ్మ కొనిద్దామన్నా సాధ్యం కాని తన బోటివాడు కాదు.

హాయిగా కార్లలో తిరుగుతూ, కార్లలోనే తమ వ్యవహారాలన్నీ పూర్తిచేసుకుంటూ, కారులేందే బ్రతుకే లేదనే షావుకార్లు, దేశదారిద్ర్యాన్ని నిర్మూలించాలని గంటల తరబడి ఉపన్యసించే లక్షాధికార్లయిన గాంధీ టోపీలు, నిరుద్యోగాన్ని రూపుమాపాలని తారాస్థాయిని పబ్లిక్ లో అనర్గళంగా మాట్లాడ గల ఖద్దరువాలాలూ, ఒంటరిగా ఉత్తచేతుల్తో వెళ్ళి ఉద్యోగం కావాలంటే ఛీత్కరించే వాళ్ళు, ఎదురుతిరిగితే తనబోటి వాళ్ళందర్నీ పాతిపెట్టించెయ్యగల శక్తి సామర్థ్యాలున్న వాళ్ళూ - వీళ్ళే నేటి సమాజంలోని పెద్ద మనుషులు ! వీళ్ళేచెయ్యాలి ఏ పనైనా !

# ఆరోగ్య నిధి



డా. ఎన్. ఆంజనేయులు

## 17, గొంతు కొయ్యాలి!!

గొంతుకోసెయ్యటం పాపమే గాని - ప్రాణాలు కాపాట్టం కోసం గొంతు కోసి తీరాలి కొన్ని సమయాల్లో. అందులో ముఖ్యమైనది డిఫ్తీరియా వ్యాధి.

ఈ వ్యాధి గాలి ద్వారా వ్యాపిస్తుంది. పిల్లలకు వచ్చే అంటురోగాలలో యిది ఒకటి. ఎక్కువగా గొంతు ఈ వ్యాధికి లోనవుతుంది. గొంతులో తెల్లటిపొరలు ఏర్పడి - గొంతు వాయటం మొదలవుతుంది. తత్ఫలితంగా గాలి తీసుకోవటం కష్టమవుతుంది. ఒకోసారి శరీరానికి సరిపడు గాలి అందక రోగి మరణించటం కూడా సంభవిస్తుంది. తీవ్ర జ్వరం, పొడిదగ్గు ఈ వ్యాధి తొలి లక్షణాలు. ఆ తర్వాత గొంతు పూడిపోతుంది. రోగి మాట్లాడలేకపోతాడు. నెమ్మదిగా వ్యాధి ముదిరి గాలి తీసుకోవటం కష్టమవుతుంది. శబ్దంతో కూడిన శ్వాస ప్రమాదకరమయిన లక్షణం. ఈ దశలో 'ట్రాకియాటమీ' ఆపరేషన్ చేస్తేనే రోగి బ్రతికే అవకాశం వుంటుంది. శ్వాస గొట్టముకోసి గాలి గొంతుద్వారా పంపటం ఆ దశలో యిది తప్పనిసరి.

చాలామంది అశ్రద్ధ వల్ల ఈ దశకు తెస్తారు పిల్లలను. అసలు 'ట్రిపుల్ ఆంటిజన్' ఇంజక్షన్లు వరుసగా నెల వ్యవధిలో మూడు నెలలు వేయిస్తే డిఫ్తీరియా రాదు. కొన్ని జబ్బులు రాకుండా చూసుకుకోవచ్చు గాని తీరా వచ్చాక రోగి పరిస్థితి ఎలా వుంటుందో చెప్పలేం. టీకాలు, వాక్సిన్‌లు అంటే తమ పిల్లలను కనుపించకుండా దాచిపెట్టే తల్లిదండ్రులు మన ప్రాంతంలో కొల్లలు. ప్రమాదకరమయిన డిఫ్తీరియా నుండి పిల్లలను కాపాట్టం కోసం వాక్సిన్ వాడటం అవసరం.

---

కనీసం కథలు చదవాలన్నా. కథల పుస్తకాలు కొనాలన్నా!

ఛీ ఛీ, ఏమిటి ఈ పూట వెధవ ఆలోచనలన్నీ వస్తున్నాయి! కథలు వ్రాయటానికి ధనిక పేద తారతమ్యా లేమిటి? ఈ రోజు మంచి 'థీమ్' ఉన్న కథ వ్రాయాలి. ఈసారి కథలో సంవిధానం ఎలా ఉన్నా శిల్పం మంచిదుండాలి.

నా ఆలోచనలకి నాకే నవ్వొచ్చింది.

నిజం చెప్పాలంటే నాజీవితంలో సగభాగం ఆలోచనలకి ఎప్పుడో కాంట్రాక్టయిపోయింది. నిజజీవితంలో పొందలేని సుఖాల్ని ఊహా ప్రపంచంలో నైనా అనుభవిస్తూ అందని ఆనందాల్ని అందుకోవటానికి ప్రయత్నించటం ఈ ఐదేళ్ళలోనూ అలవాటయిపోయింది. జీవితమనేది వైకుంఠపాళీ లాంటిది: ఎగద్రోసే నిచ్చెనలూ, మింగివేసే కాలసర్పాలూ సహజమని, గృహస్థయిన

మరో క్షణంలోనే అర్థమయింది నాకు.

అసలీ జీవితంలో ప్రతిమనిషీ తనకు తానుగా తెలియకుండా చేసే మొదటి తప్పు పెళ్ళి.

నిర్మలంగా ప్రవహించే సెలయేటిలాంటి జీవితంలో మట్టిబెడ్డలాంటిది పెళ్ళి.

స్వేచ్ఛగా బ్రతికే మనిషి తనకు తానుగా సుఖానికి పది రెట్లు బాధ్యతలతో నిత్యము సతమతమయ్యే జీవితాలకు నాంది - పెళ్ళి.

వైవాహిక జీవితంలో మొదటి రెండేళ్ళు ఎన్నో కలలు కంటూ ఈ జీవితం ఇలాగే ఉండిపోతే ఎంత బాగుండునో అనేటట్లుం డేది. బహుశా అందరి జీవితాల్లోనూ అంతే నేమో హాయిగా అమ్మ ఒడిలో అమ్మ అను రాగంతో, అమ్మ వాత్సల్యంతో తడిసి పెరిగే తను పెళ్ళంటూ అయ్యాక ఆ మమకారాలకు స్వస్తి చెప్పాల్సి వచ్చింది. కారణం - పరిస్థితుల వినా మరేమీ కాదు.

హైస్కూల్లో చదివే రోజుల్లో బహు మతులన్నీ తనవే ఆ రోజుల్లోనే తనతండ్రి స్కూలు టీచరుగా రిటైరయ్యాడు.

"నాన్నా మీరు ఇంకా ఉద్యోగం చెయ్య కూడదూ?" తనతండ్రి. రిటైరయ్యాడని తెల్సిన రోజున అడిగాడు తను.

"లేదు బాబూ ఇంక నన్ను ఉద్యోగం లోకి రానివ్వరు."

"ఏం,ఎందుకని?" - తనఅమాయకమైన ప్రశ్న.

"ఎభై అయిదేళ్ళు నిండాక విధులు సరిగా నిర్వహించ లేమని విరమింప చేస్తారు బాబూ."

"మరైతే మనమంత్రులు, నాయకులు - వీళ్ళందరూ కూడా ఎనభై, తొంభై ఏళ్ళు నిండాక కూడా వాళ్ళ విధుల్ని వాళ్ళు ఎలా నిర్వర్తిస్తారు నాన్నా? వాళ్ళకు కూడా ఇలాంటి రూల్సు ఎందుకుండవు?"

ఈ ప్రశ్నకు సమాధానం రాలేదు.

"నీబుర్రలోఉన్న తెలివినిబట్టి కాక, నీకులాన్నిబట్టి, నీడబ్బునిబట్టి నీకు అర్హత లభిస్తుంది. ఇష్టమైతే చదువుకో" అని గవర్న మెంటు సవాల్ చేసినట్లనిపించింది. అటు వంటి చదువులు చదవటం యిష్టంలేకనే పైచదువులు చదవటమే మానుకున్నాడు. ఆరోజుల్లోనే "నాబాధ్యత తీరింది. ఇక నీ బ్రతుకు నువ్వు బ్రతుకు"మన్నట్లుగా రోజూకే మంచంమీద నిద్రపోతున్న తండ్రి తెల్లవారే సరికి శాశ్వతంగా నిద్రపోతూ కన్పించాడు. మిగిలిన తల్లికోర్కె తీర్చటంకోసం మేన మామ గుండెలమీది కుంపటిని తనగుండెల మీదకు మార్చాడు.

కోడెకు బేరంలో బేరగాడు పలువరస చూస్తాడు; రొమ్ముకాటం ఒంటిపైనున్న సుళ్ళు, భోజనపుష్టి మొదలైనవన్నీ చూశాక గానీ బేరానికిదిగడు. నేటిసాంఘిక వ్యవస్థలో వివాహంకూడా అంతే: కాని తనమేనమామ ఇటువంటివేమి చూడకుండానే తనకు పిల్లనిస్తున్నాడంటే, కారణం వెంటనే ఊహించుకోగలిగాడు తను. పెళ్ళయ్యేంత వరకూ బాగానేఉన్న మేనమామ కాస్తా, పెళ్ళయ్యాక నిరుద్యోగిగా బ్రతుకుతున్న తనను హేయంగా చూడటం, చీటికి మాటికి చిరాకుపడటం తను సహించలేక పోయాడు. పితృసంపదకంలో కాళ్ళుకడిగి కన్యాదానం చేసిన పెద్దమనిషి కూడా ఒకడని శాస్త్రాలు చెపుతున్నాయి. ఆ గౌరవంతోటే తనను తన మామ ఎన్నన్నా సహించి ఊరుకో గలిగాడు. కాని తమ మధ్య పరిస్థితులు మరింత విషమించటంతో ఆయనతో సంబం ధాలు తెంచుకోవా లనుకున్నాడు. చెడి చెల్లె లింటికీ అలిగి అత్తవారింటికీ వెళ్ళగూడ దంటారు, అంతే! ఆ నాటి నుండి తనకూ వాళ్ళకూ మధ్య సంబంధాలు తెగిపోయాయి, ఆ తర్వాత మరో ఆర్నెల్లు కష్టపడి వెయ్యి రూపాయల ముడుపుతో ఈ యల్డీసీ ఉద్యో గాన్ని సంపాదించి జీవితంలో స్థిరపడ్డానను కొని నిట్టూర్పు విడవగలిగాడు తను. నిపు

# నాకో కథ వ్రాయాలని వుంది!

ఉద్యోగం చెయ్యటం నా కిష్టంలేదన్నట్లుగా మొదటి నెల జీతం అందుకోక ముందే తన తల్లి ప్రతి మనిషీ చేరే అంతిమ గమ్యస్థానానికి వెళ్ళిపోవటంతో పెద్ద దిక్కులేని సంసారం అయిపోయింది తనది.

"అమ్మగారూ, పాలు!" — పాల మనిషి కేక నా ఆలోచనలకి అంతరాయం కలిగించింది.

"శాంతీ పాలమనిషి వచ్చింది చూడు"

"అబ్బ, ఏం మనిషండీ మీరు? దీని కూడా లోపలిష్నించి నేనే రావాలా? కొంచెం తీసుకొని లోపల పెట్టకూడదు —" రుస రుసలాడుతూ లోపలకు వెళ్ళిపోయింది పాలు తీసుకొని.

శాంతి! హుఁ! నా లాంటి యల్డీసీగాడి పెళ్ళానికి వుండాల్సిన పేరు కాదిది.

నిత్యం జీవితంలో అశాంతితో మునిగిపోయే తనలాంటి వాడి యింట్లో వుండాల్సిన పేరు కాదిది.

లక్షలకు లక్షలు డబ్బులు సంపాదిస్తూ, ఆ సొమ్ముతో పాటు తమ అభిమానాన్ని కూడ యినప్పెట్టెలో బంధించే పెద్ద మనుషుల యింట్లో ఉండాల్సిన పేరు.

పెళ్ళయేంతవరకు "బావా" అంటూ ఏకవచనంతో పిలిచే శాంతి పెళ్ళయ్యాక మీరు అనటం మొదలు పెట్టింది. పెళ్ళయిన ప్రతి ఆడదీ భర్తనుండి మెడనిండాలనీ, ఒడి నిండాలనీ కోరుకోవడం సహజం. నా బోటి యల్డీసికి మొదటిది తీర్చటం ఎలాగూ అసాధ్యమే. పెళ్ళయిన రెండేళ్ళకే శాంతి యిద్దరి పిల్లల్నెత్తింది. అప్పటి వరకూ అమ్మాయిలా అందంగా ఉండే శాంతి మరో యిద్దరు పిల్లలు పుట్టటంతో అమ్మమ్మలా తయారయింది. "అధరాలు అరుణంగా వుండేవాళ్ళకు అలిమీన అనురాగం ఎక్కువంటారు. అందుకె మీకు నేనంటే అంత ప్రేమేమో!" అంటూ తన పెదాల్ని వింతగా స్పృశించే శాంతి చీటికి మాటికి చిరాకుపడ్డం సహజమైపోయింది. నలుగురి పిల్లల ఆలనా పాలనా చూస్తూ యింటెడు చాకిరీ తనే చేసుకుపోయే శాంతిని చూస్తే తనకు జాలి. జాలి పడ్డం మినహాయించి తనుమాత్రం ఏం చెయ్యగలడు? అందుకే శాంతి కస్సు బుస్సుమన్నా తనేమీ మాట్లాడలేడు. ఒకవేళ ఓర్మి నశించి తనేమైనా అన్నా చీటికి మాటికి చీరచెంగు వెతుక్కోపటం శాంతికి అలవాటయి పోయింది. తను మాత్రం ఏంచెయ్యగల్డు? పెళ్ళాన్ని భార్యగా ప్రేమించాలని, తల్లిగా గౌరవించాలని, స్నేహితురాలిగా సలహాలు పొందాలని, శిష్యురాలిగా సేవల నందాలని తనకూ తెలుసు! కాని తనబోటి గాడి జీవితంలో అదెలా సాధ్యం?

ఈమధ్యే తన ఫ్రెండు రాఘవరావు కనిపించాడు, కనిపించటంతోటే వాడే పలకరించాడు.

"అదేమిట్రోయ్, గోల్డ్‌స్పాట్ రంగులో ఉండేవాడివి కోకాకోల రంగులోకి వచ్చేశావ్?" చిన్నప్పటినుంచీ వాడిమాటలన్నీ అంతే వాడి బ్రతుకులాగానే అవికూడా కాస్లీనే.

తనేం చెప్పాలి వాడితో?

తను సంసారసాగరాన్ని ఈదలేక దస్సిపోయి మునిగిపోయే స్థితిలో ఉన్నాడని ఎలాచెప్పగలడు?

నేనేమీ మాట్లాడక పోయేసరికి వాడే చెప్పుకు పోతున్నాడు, ఈమధ్యే మెడిసన్ పూర్తిచేసి రెండులక్షల కట్నంతో పెళ్ళి చేసుకున్నాట్ట. వెళ్ళిపోతూ అన్నాడు రాఘవరావు — బ్రదర్, జీవితంలో రాణించాలంటే ఎన్నో పనులు చెయ్యాలి అందులో కట్నం తీసుకొని పెళ్ళి చేసుకోవటం ఒకటి. ఎందుకో తెలుసా? అత్తా

మావల సొమ్ము ఒక ఊట బావి లాంటిదైతే, పెళ్ళాం ఒక బకెట్ లాంటిది. బకెట్ చిల్లుపడ నంతకాలం, బావిలో ఊట బాగా ఉన్నంతకాలం మన బ్రతుకులకేమీ ఢోకా ఉండదు." నో టేక్ కేర్ ఆఫ్ దట్ బకెట్ గుడ్ బై"

నాకు నవ్వొచ్చింది.

ఈ ఐదేళ్ళ జీవితం నాకు రకరకాలుగా నవ్వుకోటం నేర్పింది. పరిస్థితుల్ని బట్టి - చిరుహాసం, దరహాసం, మందహాసం, వికటాట్ట హాసం - వీటిల్లో ఏ రకంగానైనా సరే నవ్వుకోగలను. పరిస్థితుల్ని ఎదుటి మనిషికి అన్వయించి తల క్రిందులుగా చూట్టం బాగా అలవాటయి పోయింది. అందుకే ఈ మాత్రంగానైనా తను జీవితాన్ని నెట్టుకు రాగలుగు తున్నాడు.

ఒక విధంగా రాఘవరావు చెప్పిందే నిజమేమో!

వాడిలాంటి వాళ్ళే జీవితంలో రాణిస్తున్నారు.

తనబోటిగాళ్ళు కేవలం జీవితంలో జీవిస్తున్నారు-ఏవో కొన్నింటిని ఆదర్శాలనుకుంటూ, వాటినే మననం చేసుకుంటూ!

జీవించటం వేరు; రాణించటం వేరు!!

జీవితంలో రాణించ దల్చుకున్నవాడు నిజాన్ని అబద్ధంగా, అబద్ధాన్ని నిజంగా మార్చగలగాలి, అవసరమైతే పెద్దవాళ్ళతో ఫెమిలారిటీకోసం మందుకొట్టాలి, లేకపోతే పేకన్నా ఆడాలి; జీవితంలో రాణించ దల్చుకున్న వాళ్ళకు యివన్నీ - లేకపోతే కనీసం వీటిలో ఒక్కటన్నా - ఉండాలి. లేకపోతే వాళ్ళు రాణించలేరు. అందుకే తను జీవితంలో రాణించలేకపోయాడు.

నా ఆలోచనలకి అంతరాయం కలిగిస్తూ వంటింట్లోంచి మొదట ధ్వని, తర్వాత మ్యూజిక్ తర్వాత రాగం వినిపించాయి. ఇటువంటి శబ్దాలనన్నింటినీ ఈజీగా పోల్చుకోగల కెపాసిటీని గత ఐదేళ్ళ కాలంలోనూ జీవితం ప్రసాదించింది.

ధ్వని పాల సీసాది!
మ్యూజిక్ శ్రీమతిది!
రాగం చంటాడిది!

అంటే ఇంట్లో యుద్ధకాండ ప్రారంభమైన దన్న మాట.

నాకు నవ్వొచ్చింది. ఏడుపు దర్శనమివ్వటానికి సిగ్గు పడుతోంటే నే నున్నానంటూ అభయహస్తమిచ్చి తొంగి చూచిన నవ్వది!

"ఆఫీసుకు టైమైంది, భోజనానికి వస్తారా?" - బెటర్ హాఫ్ పిలుపు నా ఆలోచనా పరంపర నుండి నన్నీ లోకంలోకి పడేశాయి.

అయినా ఒకసారి ముందుకు తొంగిచూస్తే తనబోటిగాడు జీవితంలో సాధించేదేముంది? ఈ పేద బ్రతుకులోని అనుభవాలతోటే తన తలపండుతుంది. ఈ విధంగానే క్షణ క్షణానికే ఛావలేక చస్తూ జీవిస్తూంటాను. నేనేకాదు నాబోటిగాళ్ళు, నాకంటేనికృష్టులు అనేక లక్షలమంది ఉన్నారీ దేశంలో. ఈ భావాద్విగ్నత అణుచుకొంటే ఆగేదికాదు కాని నాబోటిగాడు అణచుకోక మాత్రంచేసేదేముంది?

అందుకే నాకోకథ వ్రాయాలని ఉంది! కాని ఏమని వ్రాయను? మా బ్రతుకుల్ని గురించి నేనెలా వ్రాయను?

★